క్లుప్తంగా

సీఎం కేసీఆర్ నిర్ణయం దేశానికే ఆదర్శం

సంగారెడ్డి టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించడం, నూతన సచివాలయానికి అంబేడ్కర్ పేరు పెట్టడం, దేశచరిత్రలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం దేశానికే ఆదర్శమని హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యక్షుడు రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని, అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని నిర్మించి జాతికి అంకితం చేసిన దార్శనికుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. అదేవిధంగా నూతన పార్లమెంటుకు అంబేడ్కర్ పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

నగర సంకీర్తనకు అపూర్వ స్పందన

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని హమాలీకాలనీలో ఆదివారం నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారుజామునే వివిధ ప్రాంతాలను నుంచి కాలనీకి చేరుకున్న భక్తులు భజనలు, కీర్తనలు ఆలపిస్తూ కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, భక్తుల నుంచి మంచి స్పందన వస్తుందని నిర్వాహకులు తెలిపారు.

సబ్సిడీ గొర్రెల మంజూరుకు ధ్రువపత్రాలు తప్పనిసరి

మునిపల్లి(అందోల్): ప్రభుత్వం గొల్లకుర్మలకు సబ్సిడీపై అందజేస్తున్న గొర్ల మంజూరుకు క్యాస్ట్ (కులం) ధృవీకరణ పత్రంలో బీసీ (కుర్మగొల్ల) అని రాసి ఉంటేనే సబ్సిడీపై గొర్ల మంజూరుకు అర్హులని మండల పశువైద్యాధికారి సంతోష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముందుగా గొల్లకుర్మలు బ్యాంకులో డీడీ రూపంలో రశీదును పొందడం ద్వారా గొర్లు తొందరగా మంజూరు అవుతాయన్నారు. సబ్సిడీపై గొర్లు పొందేవారు వారం రోజుల ముందు సంబంధిత పత్రాలను అందజేయాలని సూచించారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హెచ్‌ఎండీఏ భూమిని ఆక్రమించి చేపట్టిన హోటల్ నిర్మాణాన్ని శనివారం రాత్రి హెచ్‌ఎండీఏ అధికారులు కూల్చివేయించారు. మున్సిపాలిటీ పరిధిలోని మై ఫేర్ విల్లాస్‌కు వెళ్లే మార్గంలోని రోడ్డును ఆనుకొని ఉన్న ఓ స్థల యాజమాని పక్కనే ఉన్న హెచ్‌ఎండీఏ స్థలాన్ని ఆక్రమించి హోటల్ నిర్మాణం చేపట్టాడు. ఈ విషయాన్ని స్థానికులు మున్సిపల్, హెచ్‌ఎండీఏ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారులు స్థలాన్ని సర్వే చేయించి హోటల్ నిర్మాణాన్ని కూల్చివేయించారు.

నేటి నుంచి సర్వేశ్వర ఆలయ వార్షికోత్సవాలు

నారాయణఖేడ్: మండలంలోని రుద్రారం గ్రామ శివారులో వెలసిన సర్వేశ్వర సహిత గిరిజదేవి కాలభైరవస్వామి దేవాలయ చతుర్థ వార్షికోత్సవాలను ఈ నెల 17నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 17న దుద్యాల పీఠాధిపతి సర్వేశ్వర అంబిక శివయోగిస్వామి ఆధ్వర్యంలో పరమశివునికి 108 కలశాలతో అష్టోత్తర ఘటాభిషేకం, అమ్మవారి బోనాల ప్రదక్షణ, అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నామని తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సర్వేశ్వరుడి కృపకుపాత్రులు కావాలని కోరారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

నారాయణఖేడ్: నిజాంపేట్ మండల పరిధిలోని ర్యాలమడుగు గ్రామ సేవకుడు శాతం మల్లయ్య శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యాంరావు సర్పంచ్ పద్మ మాణిక్‌రెడ్డితో గ్రామానికి చేరుకుని మల్లయ్య మృతదేహానికి నివాళ్లు అర్పించారు. అనంతరం మల్లయ్య అంత్యక్రియల నిమిత్తం రూ.10వేల ఆర్థికసాయాన్ని మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

ఝరాసంగం(జహీరాబాద్): మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌శంకర్ పాటిల్, వివిధ పార్టీల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు నరేష్‌కుమార్, రాజ్‌కుమార్, శంకరయ్య, నర్సింలు, సుధాకర్, చంద్రశేఖర్, ఆర్గనైజర్లు వెంకట్, రాజ్అహ్మద్, కృష్ణ, శివ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి
- రంజాన్ తోఫాల పంపిణీ



పటాన్‌చెరు: రంజాన్ తోఫాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. రంజాన్ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని వివిధ మసీదుల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముస్లింలకు రంజాన్ తోఫాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందు, ముస్లిం, క్రిస్టియన్లకు సమానంగా చూస్తూ వారివారి పండుగలకు ప్రతిఏటా కానుకలను అందజేస్తున్నారని తెలిపారు. ముస్లింలకు మైనార్టీ కళాశాలలు, పాఠశాలలు, గురుకులాలు నిర్మించి విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, మైనార్టీ విభాగం అధ్యక్షుడు అజ్మత్, మైనార్టీ మతపెద్దలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలోని లింగంపల్లి చౌరస్తాలో జీఎంఆర్ ఆటో ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రధాన కూడలిల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన జీఎంఆర్ ఆటో ఆసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో నాయకులు నగేష్, పృథ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఝరాసంగం(జహీరాబాద్): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జీర్లపల్లిలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. అనంతరం ఈ నెల 18న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాచయ్యస్వామి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ఝరాసంగం(జహీరాబాద్): మండల కేంద్రంలో హనుమాన్ పటేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్‌పటేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జగదీశ్వర్, ఫౌండేషన్ సభ్యులు ఈశ్వర్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సోలక్‌పల్లిలో ర్యాలీ

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని సోలక్‌పల్లి గ్రామంలోని అనంత పద్మనాభస్వామి దేవాలయాన్ని రక్షించాలని కోరుతూ ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుద్యాల సర్వేశ్వర శివయోగి అంబికాశివస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పద్మనాభ స్వామిదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ అరుదైన, పురాతన దేవాలయాలను పరిరక్షించేందుకు హిందువులు ఏకం కావాలన్నారు. పద్మనాభ స్వామి దేవాలయాన్ని కాపాడటంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి మున్సిపాలిటీ: హోప్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల పారామెడికల్ స్ట్రీమ్‌లో వత్తి విద్యా కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల చైర్మన్ కష్ణమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వల్పకాలిక జాబ్, ఓరియంటెడ్ పారామెడికల్ కోర్సులు (నర్సింగ్, ల్యాబ్, ఫార్మసీ), ఆపరేషన్ థియేటర్, ఇంటెన్సివ్ సంరక్షణ సాంకేతిక నిపుణత) కోర్సులు కళాశాలలో అందించబడతాయన్నారు. పేద విద్యార్థులకు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తామని పేర్కొన్నారు.

వాసవీమాత జయంతిని ఘనంగా నిర్వహిస్తాం

సంగారెడ్డి టౌన్ : ఈ నెల 30న వాసవి కన్యకాపరమేశ్వరి జయంతిని ఘనంగా నిర్వహిస్తామని దేవాలయ కమిటీ అధ్యక్షుడు తోపాజి అనంత కృష్ణ తెలిపారు. ఆదివారం సంగారెడ్డిలోని వాసవి మహసంస్థాన్ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహిస్తామన్నారు. 10 గంటలకు జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకుడు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర్‌శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో గురుపాదుకార్చన నిర్వహిస్తామని తెలిపారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఆలయ నిర్వాహకులు ఆమెటి పాండయ్య, రాజు, మల్లేశం పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సంపూర్ణ సహకారం అందిస్తా



విజేతలకు బహుమతులను అందజేస్తున్న నీలం మధు

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): క్రీడాకారులకు సంపూర్ణ సహకారం అందిస్తానని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎస్‌ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నీలం మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణస్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో నియోజకవర్గస్థాయిలో వివిధ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఈ పోటీలో విజయం సాధించిన ఎస్ఆర్ లెవన్ జట్టుకు రూ.1,11,111 నగదు బహుమతి, రన్నర్‌గా నిలిచిన ఆర్‌కే జట్టుకు రూ.55,555 నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు కొల్లూరి సత్తయ్య, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ తూర్పు శ్రీనివాస్, నాయకులు రవీందర్, యువసేన నాయకలు తలారి మధు, పాండు పాల్గొన్నారు.

చర్చి ప్రహరీ ప్రారంభం

పటాన్‌చెరు: సర్వ మతాల సారాంశం ఒక్కటేనని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముత్తంగి గ్రామంలోని దివ్యభారపు కేంద్రం చర్చికి రూ.20 లక్షల సొంత నిధులతో నిర్మించిన ప్రహరీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో చర్చి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీనిచ్చారు. అనంతరం పటాన్‌చెరు మండలం ఘనపూర్ గ్రామంలోని సాయిబాబా దేవాలయం వార్షికోత్సవంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ జెండా ఎగురవేస్తాం



పార్టీలో చేరిన వారితో సాయినాథ్‌రెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): రాబోయే ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ సాయినాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్‌లో యువకులు అధికసంఖ్యలో వైఎస్సార్‌టీపీలో చేరారు. ఈ సందర్భంగా సాయినాథ్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి కండవాలు పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటికీ సంగారెడ్డిలో గతంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి మాత్రమే ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు, నిరుద్యోగుల కోసం వైఎస్ షర్మిల చేస్తున్న పోరాటాలకు తోడుగా నిలబడడానికి అనంతసాగర్ గ్రామం నుంచి అధికసంఖ్యలో పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీలో చేరిన వారిలో ముజీహిద్, రాంచందర్, ఆరిఫ్, రమేష్, చందు, నవీన్, హరీష్, మోహన్, సురేష్, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సతీష్ మండల నాయకులు, ఎల్లయ్య, మహిపాల్, సతీష్ తదితరులు ఉన్నారు.

విరాళం అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న మల్లికార్జున స్వామి ఉత్సవాలకు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు రూ.50వేల విరాళాన్ని ఆదివారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ దయానంద్, ఆలయ నిర్వహకులు నీలం మధుకు కృతజ్ఞతలు తెలిపారు.

ముత్యాలమ్మకు పూజలు

పటాన్‌చెరు టౌన్: మండల మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో నిర్వహిస్తున్న ముత్యాలమ్మతల్లి ఉత్సవాల్లో పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, నరేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, వెంకట్‌గౌడ్, నరసింహ పాల్గొన్నారు.

పూలే, అంబేడ్కర్ జాతరను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న మాణిక్యం

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డిలో ఈ నెల 26న నిర్వహించనున్న పూలే, అంబేడ్కర్ జాతరను జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం తెలిపారు. ఆదివారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తోందన్నారు. మనిషిని మనిషిగా చూడని మనువాద సిద్ధాంతాన్ని తరిమికొట్టి రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. 26న నిర్వహించే పూలే, అంబేడ్కర్ జాతరకు ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం, బహుజన వాగ్గేయకారుడు మచ్చ దేవేందర్, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు శివకుమార్, న్యాయవాది సుభాష్, జిల్లా సహాయ కార్యదర్శి రామ్‌చందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

పటాన్‌చెరు టౌన్: యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం పటాన్‌చెరు మండలంలోని చిట్కుల్ గ్రామంలో కేఎస్‌జీ క్రికెట్ టోర్నమెంట్ సెమీ ఫైనల్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధృడత్వం పెంపొందుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, ఇస్నాపూర్ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, నాయకులు నరేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, రఘుశంకర్, మహేందర్, సాయి, బన్నీ పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధికి కృషి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర(సంగారెడ్డి): దళితుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం హత్నూర మండలంలోని సాదులనగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. దేశంలో ఎత్తయిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ ప్రభుత్వానికే గర్వకారణమన్నారు. ఎస్సీ కమిటీహాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హామీనిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు, సీఎస్‌సీ చైర్మన్ దుర్గారెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

హత్నూర(సంగారెడ్డి): ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం హత్నూర మండలంలోని దౌల్తాబాద్ రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ యువత అధ్యక్షులు కిషోర్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అజ్మత్‌అలీ, నాయకులు సాయికుమార్, అజీజ్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆటలతో మానసికోల్లాసం



క్రికెట్ కిట్‌ను అందజేస్తున్న కార్పొరేటర్ కుమార్‌యాదవ్

పటాన్‌చెరు టౌన్: క్రీడలతో మానసికోల్లాసం చేకూరుతుందని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి గ్రౌండ్‌లో జీహెచ్‌ఎంసీ కోటలో వచ్చిన స్పోర్ట్స్ పరికరాలను మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డితో కలసి క్రీడకారులకు అందజేశారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్‌యాదవ్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే క్రీడకారులకు సహకరించేందుకు ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చెర్మన్ విజయ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, మైత్రి క్లబ్ జనరల్ సెక్రెటరీ గిరి, నాయకులు శ్రీనివాస్, ఎల్లయ్య పాల్గొన్నారు.

కుట్టుమిషన్ శిక్షణ ప్రారంభం



శిక్షణను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కుమార్, ఎమ్మెల్యే సతీమణి యాదమ్మ

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పరిధిలోని బండ్లగూడ కాలనీలో నూతనంగా ఏర్పడిన ముస్లిం మహిళా గ్రూప్‌నకు కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ తన సొంత నిధులతో ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సతీమణి గూడెం యాదమ్మతో కలిసి ఆదివారం శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి, టైలరింగ్ నైపుణ్యాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అదేవిధంగా ఐదు కుట్టుమిషన్లు అందించిన గొల్ల కృష్ణయాదవ్‌ను కార్పొరేటర్ అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్, విజిలెన్స్ కమిటీ సభ్యుడు చంద్రశేఖర్, మాజీ వార్డు కమిటీ సభ్యుడు నవీన్‌రెడ్డి, భారత్, అస్మాబేగం, ఊర్మిల, పద్మ, షాబెర్, అఫ్జల్, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాలి



స్వామివారిని దర్శించుకుంటున్న నీలం మధు

పటాన్‌చెరు టౌన్: సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం అమీన్‌పూర్ మండల పరిధిలోని ఐలాపూర్ గ్రామంలోని మల్లన్న జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు నీలం మధును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, వార్డుసభ్యులు మల్లేష్, గోపాల్, మహేందర్, నర్సింహ, రమేష్, ఎస్‌ఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన ఉండాలి

పటాన్‌చెరు టౌన్: అగ్ని ప్రమాదాలపై ప్రతిఒక్కరూ కలిగి ఉండాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జన్యానాయక్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రితో పాటు మార్కెట్లోని ధ్రువ ఆసుపత్రిలో వైద్యసిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జన్యానాయక్ మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆస్పత్రిలో ఉండే పరికరాలను ఉపయోగించి మంటలను ఏవిధంగా అదుపు చేయాలో వైద్యసిబ్బందికి అవగాహన కల్పించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే 101కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అగ్నిమాపక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇఫ్తార్‌విందులో దామోదర రాజనర్సింహ



ఇఫ్తార్‌విందులో దామోదర రాజనర్సింహ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందుకు రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి గాలిఅనిల్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు భూమిపూజ

పుల్కల్ (సంగారెడ్డి): మండల కేంద్రంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణకు కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు బురుగడ్డ నాగేష్ కురుమ సంఘం మండల అధ్యక్షులు రమేష్, నాయకులు పైతర సాయికుమార్, జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్యతో కలిసి చేసి ఆదివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు చెక్రియల్ కష్ణ, డాకుర్ భూమన్న, వెంకటాపురం నాగేష్, పుల్కల్ సర్పంచ్ శ్రవణ్, కురుమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి దస్తయ్య, ఉపాధ్యక్షుడు చిట్కుల రాజు, మాజీ ఉపాధ్యక్షుడు దేవుని బాలయ్య, సుభాష్, సోమశేఖర్, సుభాష్, నియోజకవర్గ యువత అధ్యక్షులు ఇందూరి మోహన్, రవీందర్, తాటిపల్లి మల్లేశం, ఐదిలాపురం బక్కన్న, ఒగ్గు మోహన్ పాల్గొన్నారు.